## క్లుప్తంగా

### రాజీనామా

భూపాలపల్లి రూరల్ : బీజేపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉనకొండ రామకృష్ణ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుటుంబ పరిస్థితుల కారణంగా పార్టీకి సమయాన్ని కేటాయించలేక పోతున్నాని, సామాన్య కార్యకర్తగా విధులు నిర్వహిస్తానన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడికి లేఖ పంపినట్లు తెలిపారు. తన రాజీనామాను స్వీకరించాలని పార్టీ అధ్యక్షుడిని కోరారు.

### పీఆర్టీయూలో చేరిక

టేకుమట్ల : పీఆర్టీయూ టీఎస్‌లోకి భారీగా చేరికలు జరిగినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బుచ్చిరాములు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న పీఆర్టీయూ తెలంగాణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయ సంఘాలకు చెందిన ఉపాధ్యాయులు సంఘంలోకి చేరినట్లు తెలిపారు. చేరిన వారిలో దుబ్యాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి, నగేష్, వేణు, కిషన్ రాఘవరెడ్డిపేట ఉపాధ్యాయులు ప్రకాష్, జ్యోతి, పంగిడిపల్లి ఉపాధ్యాయులు శ్యామ్, సువర్ణ, రాధిక చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్‌రెడ్డి, మండల బాధ్యులు రవి, తిరుపతి, లింగమూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### నియామకం

మొగుళ్లపల్లి : నెహ్రూ యువ కేంద్ర సంఘటన జిల్లా అడ్వైజర్ బోర్డు మెంబర్‌గా మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన చింతకింది సురేష్‌ను మినిస్టర్ ఆఫ్ యూత్ ఎఫైర్స్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శనివారం చింతకింది సురేష్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామం నుంచి ఒక సామాన్య వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో విద్యార్థి సమస్యలపై పోరాటం చేసిన అనుభవం తనకు ఉందన్నారు. ప్రస్తుతం బీజేపీ జిల్లా సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న తనకు ఈ పదవి రావడం గొప్ప విశేషం ఉన్నారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన తరపున యువతను క్రీడలతోపాటు వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

### దివ్యాంగ విద్యార్థులకు వీల్‌చైర్ల పంపిణీ



భూపాలపల్లి అర్బన్: మండలంలోని పలు పాఠశాలల్లోని దివ్యాంగ విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో వీల్‌చైర్స్ పంపిణీ చేసినట్లు ఐఈఆర్పీ రజిత తెలిపారు. జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ కిషన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జంగేడు, బెద్దలపల్లి గ్రామాల్లో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో వీల్ చైర్స్ అందించడం జరిగిందన్నారు. సమగ్ర శిక్షఆధ్వర్యంలో నియమించిన భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యను అందిస్తున్నారు. ప్రతి శనివారం ఇంటి వద్ద విద్యా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక



టేకుమట్ల: మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ అనిత, ఏపీఓ మాధవి ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఇటీవల మండలంలో కొనసాగిన సోషల్ ఆడిట్ వివరాలను వెల్లడించారు. ప్రజా వేదికలో ఆశిరెడ్డిపల్లి, వెల్లంపల్లి. దుబ్యాల, వెంకట్రావుపల్లి, పంగిడిపల్లి, బండపల్లి, పెద్దంపల్లి, బూర్నపల్లి, వెలిశాల గ్రామాలలో కొనసాగిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనులపై సమీక్ష చేశారు.

### పౌష్టికాహారం తీసుకోవాలి

రేగొండ: గర్భిణులు, బాలింతలు ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సా మాల సుజాత అన్నారు. శనివారం కొడవటంచ సె క్టార్‌లోని లింగాల అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేయించారు. అనంతరం సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే అదనపు ఆహారం పాలు, గుడ్డు క్రమం తప్పకుండా బాలింతలు, గర్భిణులు తీసుకోవాలని అన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేస్తున్న సుదర్శన్‌రెడ్డి

ములుగు రూరల్ : సోషల్ స్టడీ టాలెంట్ టెస్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ మేరకు శనివారం జిల్లా కోఆర్డినేటర్ బి.సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా స్థాయి సోషల్ స్టడీ టాలెంట్ టెస్టును ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో నిర్వహించామన్నారు. ఆంగ్ల మాధ్యమంలో టీఎస్ఆర్ఎస్ బండారుపల్లి విద్యార్థి రాంచరణ్, ద్వితీయ బహుమతి, కీర్తిరెడ్డి మోడల్ పాఠశాల బండారుపల్లి, తెలుగు మాధ్యమంలో మొదటి బహుమతి స్ఫూర్తి జెడ్పీహెచ్ఎస్ వాజేడు, ద్వితీయ బహుమతి కేఎఫ్సిబా జెడ్పీఎస్ఎస్ నాగారం విద్యార్థులు బహుమతి సాధించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 10వ తేదీన రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారని అన్నారు. అనంతరం సోషల్ ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.నాగేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఎం. నాగేశ్వర్‌రావు, కోశాధికారిగా కృష్ణ, మహిళా కార్యదర్శిగా ప్రమీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ విజయమ్మ, సురేందర్, యాకూబ్‌రెడ్డి, బానోత్ దేవీసింగ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ‘దళితబంధు’ లబ్ధిదారుల నిరాహార దీక్ష

- ఖాతాల్లో నిధులు జమచేయాలని డిమాండ్



దీక్ష వద్ద మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

మంగపేట : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మండలంలోని దళిత బంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు శనివారం నిరాహార దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. దీక్షకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల ఆర్థికాభివృద్ధిని కాంక్షిస్తు వారి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చారన్నారు. దళితబంధు పథకంలో భాగంగా రెండో విడత లబ్ధిదారులను ఎంపిక చేసి వారి ఖాతాలో జమచేయాల్సిన నిధులను జిల్లా కలెక్టర్ అకౌంట్‌లో జమచేశారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కలెక్టర్ అకౌంట్‌లో జమచేసిన నిధులను దళిత బంధు పథకం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాకు మళ్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ సభ్యులు జయరాజు, సుకుమార్, ప్రవీణ్, ఆదిలక్ష్మి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న స్థానికులు

వాజేడు : మండల పరిధిలోని నాగారంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 2024 క్యాలెండర్‌ను శనివారం గ్రామస్తులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, దాట్ల వీర వెంకట సీతారామ రాజుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ల దాత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దాట్ల వీర వెంకట సీతారామరాజు మాట్లాడుతూ విద్యార్థులకు తేదీతో పాటు కలంపై అవగాహన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, సత్యమ్మ, భాను ఉన్నారు.

# బడ్జెట్ పేరుతో యువతను మోసం

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్



బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

ఏటూరునాగారం : లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లక్షలాది యువకులను, ప్రజలను మోసం చేసేవిధంగా ఉందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి.సంజీవ ఆరోపించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి ప్రసంగం పొడవునా ‘ఉద్యోగాల సృష్టి’ అనే పదాలు పదే పదే ప్రస్తావించిన, వాస్తవంగా ఎన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించారో అనే విషయం అస్పష్టంగానే ఉందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేసి ఎన్నో ఉద్యోగాలు తొలగించిన ప్రభుత్వం ప్రజలకు మోసపూరితమైన మాటలతో పబ్బం గడుపుతోందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలతో నిండిపోయాయని, మంత్రి వాగ్దానాలు కేవలం ఎన్నికల ముందు వాక్చాతుర్యంలా కనిపిస్తున్నాయని ఎద్దేవాచేశారు. అదేవిధంగా 2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 125 దేశాల్లో భారతదేశానికి 111 ర్యాంక్ ఇచ్చింది. ఇది దేశానికి ‘తీవ్రమైన’ ఆకలి తీవ్రతను సూచిస్తుంది. ఇది గతేడాది ర్యాంక్ 107 (2022) నుంచి పడిపోయింది. అయితే నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఆహారం గురించి ఆందోళనలు తొలగిపోయాయని పేర్కొనడం హాస్యాస్పదం అన్నారు. నర్సింగం, దామోదర్, సామ్య, రవి, ధనుష్, తేజ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీస్ అందజేత



డీఈఓకు సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మికులు

భూపాలపల్లి అర్బన్: అఖిల భారత ఫెడరేషన్ల ఆధ్వర్యంలో ఈ నెల 16న సమ్మె నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ, కూలీలు వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే బంద్‌లో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొననున్నట్లు యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఆకుదారి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్లు స్వర్ణలత, బక్కమ్మ, సంపూర్ణ, లావణ్య, లక్ష్మి, రజితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరుగా నమోదు చేసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వెంకటాపురం(కె) : ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక త్వరలో జరగనున్నందున పట్టభద్రులు తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని తీన్మార్ మల్లన్న సోదరుడు చింతనిప్పల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో జక్కుల శ్యామ్ అధ్యక్షతన మున్నూరు కాపు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఓటు నమోదుకు ఈ నెల 6వ తేదీ వరకు అవకాశం ఉన్నందున సాధ్యమైనంత త్వరగా తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధనపనేని వెంకటేశ్వర్లు, జక్కుల సమ్మయ్య, బాసాని రమేష్, కొండ్రు ప్రసాద్, పిల్లాల లీలారాణి, శుభాషిణి, ధనలక్ష్మి, పడాల రమేష్ తదితరులు ఉన్నారు.

**భూపాలపల్లిలో**

భూపాలపల్లి రూరల్: జిల్లాలోని పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో రానున్న ఉమ్మడి ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి జిల్లాలోని గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన విద్యావంతులు దరఖాస్తు చేసుకోవాడానికి ఈ నెల 6 వరకు అవకాశం ఉందని తెలిపారు.

## సీఐని కలిసిన నాయకులు



సీఐకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: సీఐ నరేష్ గౌడ్‌ను తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. నాయకులు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్, గడ్డం రాంచందర్, ఆరెల్లి నరేందర్, మామిండ్ల శ్రీనివాస్, గడ్డం సదానందం, పానిగంటి శ్రీనివాస్, అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# జాతర పనుల పరిశీలన

రేగొండ: మండలంలోని తిరుమలగిరి శివారులో గల సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణం వద్ద జరుగుతున్న పనులను రేగొండ ఎస్సై రవికుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నరహరితో కలిసి తహసీల్దార్ సత్యనారాయణ స్వామి శనివారం పరిశీలించారు. పది రోజుల్లో గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని పీఆర్ ఏఈ సతీష్‌ను ఆదేశించారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని సూచించారు. అలాగే నీటి సౌకర్యం కోసం రెండు కొత్త బోర్లు వేసినట్లు తెలిపారు. మరుగుదొడ్ల డోర్లను రిపేర్ చేపించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

# ఎయిడ్స్ రహిత సమాజానికి కృషిచేయాలి



అవగాహన కల్పిస్తున్న కిషన్

ఏటూరునాగారం : ఎయిడ్స్ రహిత సమాజానికి కృషిచేయాలని వైఆర్‌జీ కేర్ సంస్థ లింక్ వర్కర్ కిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. గర్భిణులు హెచ్ఐవీ పరీక్ష తప్పని సరిగా చేయించుకోవాలన్నారు. గర్భిణికి హెచ్ఐవీ సోకితే పుట్టబోయే బిడ్డను రక్షించుకోవచ్చని తెలిపారు. ఎయిడ్స్‌పై అవగాహన లేని వారు ప్రభుత్వ సబ్ సెంటర్లలో సమాచారం పొందాలన్నారు. హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాల్సిన వారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ వెంకయ్య, దయాకర్, లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న ఐజీ





గంట కొడుతున్న ఐజీ తరుణ్‌జోషి, ప్రసాదం అందజేస్తున్న పూజారి వెంకటేశ్వర్లు

ఎస్ఎస్‌తాడ్వాయి : మేడారం సమ్మక్క-సారలమ్మలను మల్టీజోన్ ఐజీ తరుణ్‌జోషి శనివారం దర్శించుకున్నారు. మేడారానికి వచ్చిన ఐజీ ఎస్పీలతో కలిసి అమ్మవార్లతో పాటు గోవిందరాజు, పగిడిద్దరాజును దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారంగా దేవాదాయశాఖ అధికారులు, పూజారులు అమ్మవార్ల గద్దెలపై డోలివాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం ఐజీ తరుణ్‌జోషి, ఎస్పీలను సారలమ్మ పూజారి కాక వెంకటేశ్వర్లు అమ్మవార్ల కండువా కప్పి సన్మానించారు. అమ్మవార్ల ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీశ్, ఎస్పీ గౌష్ ఆలం, కిరణ్‌ఖారే, అఖిల్‌మహా జన్, డీసీపీ సుధీర్ కేకన్, ఓఎస్డీ అశోక్‌కుమార్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి

- మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య



సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

వెంకటాపురం(కె) : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వీరన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోవడం బాధాకరం అన్నారు. రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతాదేవి, నాయకులు బాలసాని వేణు,అట్టం సత్యవతితో పాటు తదితరులు ఉన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వీరస్వామి

మంగపేట : తహసీల్దార్ కార్యాలయంలో కొంత కాలంగా మూసేసిన ఆధార్ కేంద్రాన్ని తహసీల్దార్ వీరస్వామి శనివారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఆధార్ సేవలను పొందేందుకు ప్రభుత్వం నిర్ణయించిన రుసుము చెల్లించి అన్నిరకాల ఆధార్ సేవలను సద్వినియోగించుకోవాలన్నారు. ఆధార్ సేవలు పొందే విషయంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగినా కార్యాలయంలో స్వయంగా ఫిర్యాదు చేయవచ్చని లేదంటే ఆధార్ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చారు. ఆర్ఐ కుమారస్వామి, ఏసుపాదం పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంగపేట : మండలంలోని రాజుపేట పరిధిలో చెరుకుమిట్టలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో మోదుగు రాములు ఇల్లు కాలిపోయింది. కాగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఆర్థిక సాయం చేశారు.పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించి రూ.14,500 నగదు, బియ్యం నిత్యవసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు పోట్రు సమ్మయ్య, జిల్లా నాయకులు వల్లెపల్లి శివప్రసాద్, ఇస్సార్‌ఖాన్, నాగేంద్రబాబు, మండల నాయకులు చౌళం వెంకటేశ్వర్లు, పల్లికొండ యాదగిరి, తుమ్మల ముఖర్జీ, చందర్లపాటి శ్రీనివాస్, వీరారెడ్డి, చెంచయ్య, రాజారత్నం, నర్సయ్య, సుధాకర్, బాబూరావు, ఆలపాటి శ్రీనివాస్, నరెందర్, సత్యనారాయణరెడ్డి, నర్సయ్య, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక



మొగుళ్లపల్లి: ఎన్నికైన కమిటీ సభ్యులు

చిట్యాల: మండల కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని శనివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎల్.సునందరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆరెల్లి మహేష్, కోశాధికారిగా విష్ణువర్ధన్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా ఆరెపల్లి నాగేంద్రబాబు, గౌరవ అధ్యక్షులుగా జి.రవికుమార్, ముఖ్య సలహాదారులుగా వినోద, స్వప్నలను ఎన్నుకున్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిడి రాజశేఖర్, గౌరవ అధ్యక్షుడిగా జంపాల సుజాత, ప్రధాన కార్యదర్శిగా ధాస్యం నరేష్, ఉపాధ్యక్షుడిగా మేరుగు హేమంత్, కోశాధికారిగా హాజీరా బేగం, ముఖ్య సలహాదారుడిగా అమ్మనవేని శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శిగా కందికొండ సుజాతను ఎన్నుకున్నారు.

# కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన



వాజేడు: అవగాహన కల్పిస్తున్న వైద్యులు



చిట్యాలలో..

వాజేడు : మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామంలో శనివారం కుష్ఠు వ్యాధి నిర్మూలనపై గ్రామస్తులకు, విద్యార్థులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. కుష్ఠు వ్యాధితో బాధపడుతున్న వారిలో మనోధైర్యం నింపాలన్నారు. వారిని కుటుంబ సభ్యులకు దూరంగా పెట్టొద్దని కోరారు. గోధుమ రంగు మచ్చలు కనిపిస్తే వెంటనే స్థానిక వైద్యశాలకు వచ్చి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కోటిరెడ్డి, కోటేశ్వరావు, రాజు, సుదేశ్, ఝాన్సీ, కళావతి, కన్యాకుమారి, అరుణ, కాంత, కన్నమ్మ, ముత్తమ్మ, ప్రసన్న, జానకి ఉన్నారు.

**కుష్ఠు వ్యాధి నిర్మూలనకు కృషి**

చిట్యాల: కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యుడు బాలకృష్ణ అన్నారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో కుష్ఠు వ్యాధి నిర్మూళనపై ఒడితల పీహెచ్‌సీ వైద్యురాలు సునీత ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ బాలకృష్ణ హాజరై మా ట్లాడారు.ప్రజలు చర్మవ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. శరీరంపై ఏర్పడే మచ్చలపై గమనించి వాటికి స్పర్శ లేక పోతే వైద్యులను సంప్రదించాలని కోరారు.